నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

EVENING EDITION

4PM
www.suryaa.com
మంగళవారం
03-06-2025
పేజీలు: 02







IPL - 2025 RCB VS PBKS

# బెంగళూరుతో పంజాబ్ ఢీ

## నేడు ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ ▪ టైటిల్ కోసం హోరాహోరీ పోరు

ఐపీఎల్ 2025 మహా సంగ్రామం ఫైనల్ పోరుకు అంతా సిద్ధమైంది. 18 ఏళ్లుగా టైటిల్ కోసం ఎదురుచూస్తున్న ఆ రెండు జట్ల కల ఈరోజుతో నెరవేరబోతోంది. ఏ జట్టు గెలిచినా చరిత్రే. ట్రోఫీ అందుకుని కోహ్లికి ట్రిబ్యూట్ ఇవ్వాలని ఆర్సీబీ చూస్తుంటే.. వరుసగా రెండోసారి కప్ అందుకుని తన కెప్టెన్సీ సత్తా చూయించాలని శ్రేయాస్ అయ్యర్ అనుకుంటున్నాడు. మరి ఈ మెగా పోరులో గెలిచేదెవరో చూడాలి మరి.అహ్మదాబాద్ నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ రోజు ఐపీఎల్ 2025 ఫైనల్ జరగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ఈ మ్యాచ్‌లో తలపడనున్నాయి. రాత్రి 7:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు. పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఈ సీజన్‌లో అత్యద్భుతంగా ప్రదర్శించి ఫైనల్ పోరులో నిలిచాయి. సీజన్ ఆరంభం నుంచి ఆర్సీబీ, పంజాబ్ పోటాపోటీ విజయాలు సాధించాయి. పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ మొదటి స్థానంలో నిలిస్తే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో స్థానంలో ముగించింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌లో అనూహ్యంగా పంజాబ్ కింగ్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చిత్తుచిత్తుగా ఓడించింది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఆర్సీబీ కేవలం 101 పరుగులకే ఆలౌట్ చేసింది. పది ఓవర్లలోనే టార్గెట్‌ను ఛేదించి ఫైనల్స్‌లో నిలిచింది. క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్ కూల్ అండ్ కామ్ విక్టరీతో ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 2లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వన్ మ్యాన్ షోతో పంజాబ్ ఘన విజయం సాధించింది. వరల్డ్ క్లాస్ బౌలర్లు బుమ్రా, బౌల్ట్ యార్కర్స్‌ను బౌండరీలు మార్చేసి శ్రేయాస్ అయ్యర్ పంజాబ్‌ను ఫైనల్‌లో నిలిపాడు. ఈ మ్యాచ్‌లో ముంబై 203 పరుగులు చేయగా.. పంజాబ్ 19 ఓవర్లలోనే టార్గెట్‌ను ఛేదించింది.

### హెడ్ టు హెడ్ రికార్డ్స్

ఐపీఎల్ 2025లో ఆర్సీబీ, పంజాబ్ ఏకంగా మూడు సార్లు తలపడ్డాయి. ఇది నాలుగోసారి. లీగ్ దశ మొదటి మ్యాచ్‌లో పంజాబ్ గెలవగా.. రెండో మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించింది. క్వాలిఫైయర్ 1లో పంజాబ్‌ను చిత్తుగా ఓడించిన ఆర్సీబీ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. మరి ఈ ఫైనల్స్‌లో పంజాబ్ రివేంజ్ తీర్చుకుంటుందా? లేక టైటిల్ చేజార్చుకుంటుందా? అనేది చూడాలి. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో ఈ రెండు జట్లు 36 మ్యాచ్‌లలో తలపడితే చెరి 18 మ్యాచ్‌లలో విజయం సాధించింది.

### బ్యాటింగ్‌పై పంజాబ్ దృష్టి

క్వాలిఫైయర్ 1లో ఆర్సీబీ చేతిలో పంజాబ్ ఘోర పరాజయం పాలయింది. బ్యాటింగే బలంగా ఉండే పంజాబ్ ఆ మ్యాచ్‌లో మాత్రం 101 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ రోజు జరిగే ఫైనల్స్‌లో మాత్రం పంజాబ్ మరింత పటిష్టంగా ఆడాలని ఫిక్స్ అయింది. దాదాపు క్వాలిఫైయర్ 2లో ఆడిన టీమ్‌తోనే పంజాబ్ ఫైనల్‌లో అడుగుపెట్టనుంది. కానీ హర్‌ప్రీత్ బ్రార్, యూజీ చాహల్‌లో ఎవర్ని తీసుకుంటారో సస్పెన్స్. ఫైనల్‌లో టాస్ గెలిచిన జట్టు మాత్రం బౌలింగ్ ఎంచుకునే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి.

### ఆర్సీబీ జట్టు అంచనా

విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్, మయాంక్ అగర్వాల్, రజత్ పటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టన్, జితేశ్ శర్మ, రొమారియో షెఫర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్, హేజెల్‌వుడ్, సుయాశ్ శర్మ.

### పంజాబ్ కింగ్స్ జట్టు అంచనా

ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, ఇంగ్లిస్, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టాయినీస్, అజ్మతుల్లా ఒమర్జాయి, కైల్ జెమీసన్, అర్షదీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్/ యుజ్వేంద్ర చాహల్, వైశాక్ విజయ్‌కుమార్.

షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే లీగ్ ముగియాల్సి ఉంది. కానీ భారత్-పాక్ యుద్ధం కారణంగా వారం పాటు ఐపీఎల్ వాయిదా పడింది. ఇక ఆర్సీబీ తుది పోరులో తలపడడం ఇది నాలుగోసారి. 2009, 2011, 2016ల్లో టైటిల్‌పై ఆశలు పెట్టుకున్నా రన్నర్‌పగానే నిలిచింది. 'ఈ సాల కప్ నమ్దే' అంటూ బెంగళూరు జట్టు అభిమానులు ప్రతీసారి హోరెత్తిస్తుంటారు. వీరి నమ్మకాన్ని నిలబెడుతూ ఈసారి అదిరే ప్రదర్శనతో జట్టు తుదిపోరుకు చేరి అంచనాలను మరింత పెంచింది. ముఖ్యంగా విరాట్ అభిమానులు నెంబర్ 18 జెర్సీలతో స్టేడియంలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు క్వాలిఫయర్-1లో ఆర్సీబీ చేతిలోనే చిత్తుగా ఓడిన పంజాబ్ కింగ్స్ తిరిగి తుది పోరులోనూ అదే జట్టును ఢీకొనాల్సి వచ్చింది. ఆదివారం ఇదే మైదానంలో ముంబైని చిత్తు చేసిన అనుభవంతో ఈసారి బెంగళూరుకు గట్టి పంచ్ ఇవ్వాలనుకుంటోంది. 2014లో ఒక్కసారి మాత్రమే పంజాబ్ ఫైనల్లో అడుగుపెట్టింది.

టేబుల్ టాపర్‌గా నిలిచిన పంజాబ్ కింగ్స్ క్వాలిఫయర్-1లో ఎదురైన పరాభవంతో ఒక్కసారిగా డీలా పడింది. ఆర్సీబీ ధాటికి కేవలం 101 పరుగులకే పరిమితం కావడంతో షాక్‌కు గురైంది. కానీ అలాంటి స్థితి నుంచి వెంటనే తేరుకుని, ఐదుసార్లు కప్పు కొట్టిన ముంబై ఇండియన్స్‌ను క్వాలిఫయర్-2లో మట్టి కరిపించింది. కెప్టెన్ శ్రేయాస్ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ ప్రేమికులను ఉర్రూతలూగించగా, 11 ఏళ్ల తర్వాత జట్టు ఫైనల్‌కు చేరింది. గతేడాది కేకేఆర్ కెప్టెన్‌గా ఆ జట్టుకు టైటిల్ అందించిన శ్రేయాస్‌పై..ఇప్పుడు పంజాబ్‌ను గెలిపించే బాధ్యత ఉంది. అతడితో పాటు బ్యాటింగ్ ఆర్డర్‌లో ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్, ఇన్‌గ్లిస్, శశాంక్ సింగ్, స్టొయినిస్ ఎదురుదాడికి సిద్ధంగా ఉన్నారు. పేసర్ జాన్సెన్ లేకపోవడంతో వీరి బౌలింగ్ కాస్త బలహీనంగా కనిపిస్తోంది. అయినప్పటికీ బ్యాటింగ్ పిచ్‌పై ముంబైని మరీ భారీ స్కోరు చేయనీయకుండా కట్టడి చేయగలిగారు. పేసర్ అర్‌షదీప్ మాత్రం ఎలాంటి ప్రభావమూ చూపలేదు. అలాగే గాయం తర్వాత ఆడిన స్పిన్నర్ చాహల్ సైతం ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. ఏదేమైనా ఈ ఆఖరి పోరులో తమ లోపాలను సరిచేసుకుంటూ ఆర్సీబీపై ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో పంజాబ్ ఉంది. ఆర్సీబీ ప్రధాన ఆకర్షణ విరాట్ కోహ్లీ అనడంలో సందేహం లేదు. ఎప్పటి మాదిరే ఈ సీజన్‌లోనూ తన స్థాయికి తగ్గ ప్రదర్శనతో రాణిస్తున్నాడు. 614 పరుగులతో టాప్-5లో కొనసాగుతున్నాడు. ఫిల్ సాల్‌ట్‌తో కలిసి ఓపెనర్‌గా మెరుపు ఆరంభాలతో మిడిలార్డర్‌పై ఒత్తిడి పడకుండా చూసుకుంటున్నాడు. ఇక ఈ స్టేడియంలోనూ, పంజాబ్‌పై అతడికి మెరుగైన రికార్డు ఉంది. అలాగే మయాంక్ అగర్వాల్, జితేశ్ శర్మ రాణిస్తుండడం సానుకూలాంశం. కెప్టెన్ రజత్ పటీదార్ మాత్రం ఇటీవలి మ్యాచ్‌ల్లో నిరాశపర్చాడు. గత రెండు మ్యాచ్‌లకు దూరమైన ఫినిషర్ టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్‌పై స్పష్టత రావాల్సి ఉంది. బౌలింగ్‌లో పేసర్ హాజెల్‌వుడ్ ఇప్పటికే 21 వికెట్లతో జట్టు విజయాల్లో పాలుపంచుకుంటున్నాడు. ఇతర పేసర్లు యష్ దయాల్, తుషార, భువనేశ్వర్ సైతం ప్రభావం చూపుతున్నారు. అందుకే అన్ని విభాగాల్లోనూ పటిష్టంగా కనిపిస్తున్న ఆర్సీబీ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే చాంపియన్ కావడం సాధ్యమే.

### 18 ఏళ్ల నిరీక్షణ..

ఐపీఎల్ 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. అహ్మదాబాద్ వేదికగా ఈ ఆఖరి పోరు జరగనుంది. తొమ్మిదేళ్ల తర్వాత ఆర్సీబీ, పదకొండేళ్ల తర్వాత పంజాబ్ ఫైనల్‌కు చేరాయి. ఇరు జట్లు 18 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ ట్రోఫీ కలను నిజం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. క్వాలిఫైయర్ 1లో పంజాబ్‌పై ఆర్సీబీ విజయం సాధించగా, క్వాలిఫైయర్ 2లో ముంబైపై గెలిచి పంజాబ్ ఫైనల్‌కు దూసుకొచ్చింది. ఈ రోజు రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.





సూర్య నేటి దినపత్రిక www.suryaa.com EVENING EDITION 4PM

# జూన్ 14 వరకే అవకాశం

మీరు ఇంకా మీ ఆధార్ కార్డు సమాచారాన్ని అప్‌డేట్ చేయకపోతే దానిని ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి మీకు ఒక సువర్ణావకాశం ఉంది. ఆధార్‌లోని సమాచారాన్ని ఉచితంగా అప్‌డేట్ చేయడానికి UIDAI (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) అవకాశం ఇస్తోంది. వినియోగదారులు myAadhaar పోర్టల్‌లో ఆధార్ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. వినియోగదారులు జూన్ 14, 2025 వరకు UIDAI ఉచిత సేవను సద్వినియోగం చేసుకోవచ్చు. అంటే, వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేయడానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. అయితే, UIDAI దీనికి ముందు అనేకసార్లు ఉచితంగా చిరునామాను అప్‌డేట్ చేయడానికి గడువును పొడిగించింది. ఈ గడువును మరోసారి పొడిగించే అవకాశం ఉంది. కానీ దీని కోసం అధికారిక ప్రకటన కోసం వేచి ఉండాలి. గడువు పొడిగించే వరకు ఆధార్‌లో ఉచిత అప్‌డేట్ కోసం చివరి తేదీ జూన్ 14.

ఏ సమాచారాన్ని ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు

ఈ ఉచిత సేవ కింద మీరు మీ గుర్తింపు రుజువు, చిరునామా రుజువు (PoA)ని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, జూన్ 15, 2025 తర్వాత మీ కార్డు పని చేయదని కాదు.. ఉచితం అనేది ఉండదు., మీరు భౌతిక ఆధార్ కేంద్రానికి వెళ్లి సమాచారాన్ని అప్‌డేట్ చేసుకుంటే రూ. 50 రుసుము వసూలు




చేస్తారు. ఇది ప్రస్తుత ఆఫ్‌లైన్ ఛార్జీకి సమానం.

ఆధార్‌ను ఆన్‌లైన్‌లో ఎలా అప్‌డేట్ చేయాలి ?

ముందుగా myAadhaar పోర్టల్ (https://myaadhaar.uidai.gov.in)కి వెళ్లండి.

ఆధార్ నంబర్, OTP ద్వారా లాగిన్ అవ్వండి.

చెల్లుబాటు అయ్యే PoI, PoA డాక్యుమెంట్ స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయండి.

అభ్యర్థనను సమర్పించి, 14 అంకెల అప్‌డేట్ అభ్యర్థన సంఖ్య (URN)ను రాసుకోండి.

మీరు చిరునామాను మాత్రమే మార్చాలనుకుంటే ?

ఆధార్ సెల్ఫ్ సర్వీస్ అప్‌డేట్ పోర్టల్‌కి లాగిన్ అవ్వండి.

'ప్రొసీడ్ టు అప్‌డేట్ అడ్రస్' పై క్లిక్ చేయండి.

కొత్త చిరునామాను నమోదు చేసి, దాని రుజువును అప్‌లోడ్ చేయండి.

సబ్మిట్ చేసి URN పొందండి.

అభ్యర్థన ఆమోదించబడిన తర్వాత మీరు మీ అప్‌డేట్ చేసిన ఆధార్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆధార్ ఎందుకు ముఖ్యమైనది ?

ఆధార్ అనేది భారత ప్రభుత్వం దేశ నివాసితులకు జారీ చేసే 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఇది గుర్తింపు, చిరునామాకు రుజువుగా పనిచేస్తుంది. బ్యాంకులు, మొబైల్ నంబర్లు, ప్రభుత్వ పథకాలు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేట్ పనులలో ఉపయోగించబడుతుంది.



### రాత్రికిరాత్రే హరీశ్ రావు

## ఫ్లెక్సీల తొలగింపు

తెలంగాణ భవన్ వద్ద కాంగ్రెస్ సర్కార్ అత్యుత్సాహం ప్రదర్శించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పుట్టిన రోజు సదర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద అభిమానులు, పార్టీ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే మున్సిపల్ సిబ్బంది వాటిని రాత్రికిరాత్రే తొలగించి వాటిని లారీల్లో తరలించారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి.తెలంగాణ భవన్ లోపల, బయట ఫ్లెక్సీలను తొలగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ విధానాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే హరీశ్ రావుపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శిస్తున్నారు. ఫ్లెక్సీలను తొలగించి సైకో రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందాలనుకుంటున్నారని చెప్పారు.




## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

ఆఫ్రికా దేశం నైజీరియాను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి ముసా కాంబోకు విలేకరులకు తెలిపారు. నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.



## టర్కియేలో భూకంపం



టర్కీలో భూకంపం అలజడిని సృష్టించింది. టర్కీ సరిహద్దు ప్రాంతంలోని డోడెకానీస్ దీవుల సమీపంలో 6.2 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది. అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు. 23:17 UTCకి నమోదైన ఈ భూకంపం రోడ్స్ నుండి దాదాపు 18 కిలోమీటర్ల దూరంలో 68 కిలోమీటర్ల (42 మైళ్ళు) లోతులో సంభవించిందని EMSC తెలిపింది. దక్షిణ గ్రీస్, పశ్చిమ టర్కీ సమీపంలోని ఏజియన్ సముద్ర తీర ప్రాంతాలలో ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం. స్థానిక అధికారులు ప్రస్తుతం పరిస్థితిని అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టంపై ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.. అనంతర ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని విభాగాల రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే, టర్కీలోని మధ్యధరా తీరప్రాంతంలోని మార్మారిస్ పట్టణంలో రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపానికి భయపడి జనం ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసే ప్రయత్నంలో ఏడుగురు గాయపడ్డారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టంపై ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. మధ్యధర సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న భూకంపం తెల్లవారుజామున 2.17 గంటలకు సంభవించింది. గ్రీకు ద్వీపం రోడ్స్‌తో సహా సమీప ప్రాంతాలలో కూడా దీని ప్రభావం కనిపించింది.

### రీషూట్ పనుల్లో

## విజయ్ 'కింగ్డమ్'

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ మూవీ 'కింగ్డమ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తుండగా పూర్తి యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక ఇప్పటికే ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. అయితే, ప్రస్తుతం ఈ చిత్రం రీషూట్ జరుపుకుంటున్నట్లు సినీ సర్కిల్స్ చెబుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఎప్పుడో పూర్తయ్యిందని.. అయితే, ఫైనల్ అవుట్‌పుట్‌లో కొన్ని సీన్స్ బాగా రాలేదని.. దానికోసమే మళ్లీ ఆ సీన్స్‌ను రీషూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. గోవాలో ఈ రీ షూటింగ్ జరుగుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఈ సినిమా ప్యాచ్ వర్క్ ముగిసిన తర్వాత ప్రమోషన్స్ మొదలుపెట్టాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరికొత్త లుక్‌తో కనిపిస్తుండగా అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. జూలై 4న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.




## అందాల డోస్ పెంచిన దిశా పటాని

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. యూత్ లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరో డార్లింగ్. సామాన్య జనాలే కాదు.. సెలబ్రెటీలలోనూ ప్రభాస్ కు వీరాభిమానులు ఉన్నారు. ఇక డార్లింగ్ కు అమ్మాయిల్లో మరింత క్రేజ్ ఉంది. ఇప్పటికే ప్రభాస్ జోడిగా నటించాలని చాలా మంది హీరోయిన్స్ అనుకుంటారు. కానీ ఓ బ్యూటీకి మాత్రం మరోసారి అదృష్టం కలిసొచ్చింది.పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ.ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పుడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది.మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది.

## ఓటీటీలోకి.. జూన్ 6 నుంచి 'జాట్'

బాలీవుడ్ బాలయ్య సన్నీ డియోల్ హీరోగా మన తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో తెరకెక్కించిన సాలిడ్ సౌత్ మార్క్ నార్త్ మాస్ మసాలా యాక్షన్ డ్రామా చిత్రం "జాట్". హిందీ మార్కెట్ లో సన్నీ అండ్ మాస్ ఆడియెన్స్ కి మంచి ఫీస్ట్ ని అందించిన ఈ చిత్రం సన్నీ డియోల్ కెరీర్లో మరో మంచి హిట్ గా నిలిచింది. అయితే గత ఏప్రిల్ లో థియేటర్స్ లో రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు వరకు ఓటిటిలో మాత్రం రాలేదు. దీనితో ఓటిటి ఎంట్రీ కోసం చూస్తుం ఫ్యాన్స్ కి ఫైనల్ గా ఈ డేట్ వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఇందులో ఈ జూన్ 6 నుంచి కేవలం హిందీ భాషలో మాత్రమే అందుబాటులోకి రానున్నట్టుగా ఇపుడు ఖరారు అయ్యింది.



## సాలిడ్ పోస్టర్ తో 'ది రాజా సాబ్'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు మారుతీతో చేస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ చిత్రం "ది రాజా సాబ్" కూడా ఒకటి. అయితే ఈ సినిమా ఎప్పుడు నుంచో తెరకెక్కిస్తుండగా ఈ పాటికే రిలీజ్ కూడా కావాల్సి ఉంది. కానీ పలు కారణాలు రీత్యా ఆలస్యం అయ్యింది. అలాగే ఆ రిలీజ్ కి ముందు కనీసం టీజర్ కూడా లేక ఫ్యాన్స్ కొంచెం డిజప్పాయింట్ కూడా అయ్యారు. మరి ఫైనల్ గా ది రాజా సాబ్ టీజర్ సహా సినిమా బిగ్ స్క్రీన్స్ రిలీజ్ డేట్ ని కూడా ఇచ్చేసారు. మరి టీజర్ ని అనుకున్నట్టుగానే ఈ జూన్ 16న ఉదయం 10 గంటల 52 నిమిషాలకి విడుదల చేస్తున్నట్టుగా అనౌన్స్ చేయగా ఇక బిగ్ స్క్రీన్స్ లో రాజాసాబ్ సందడి ఈ ఏడాది డిసెంబర్ 5 నుంచి ఉంటుంది అని ప్రభాస్ పై క్రేజీ పోస్టర్ తో డబుల్ బ్లాస్ట్ అప్డేట్ ని మేకర్స్ అందించారు. మొత్తానికి మాత్రం డార్లింగ్ ఫ్యాన్స్ కి ఇది బిగ్ న్యూస్ అని చెప్పవచ్చు.

